## సర్వజన వైద్యశాలలో వీధిలైట్లు ఏర్పాట్లు చేయండి



**నెల్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు సర్వజన వైద్యశాలలో ఐపీ బిల్డింగ్ నుండి మార్చురీ గది వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ, ఆప్ కాస్ నాయకులు బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ కే.మాధవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ ప్రాంతం అంతా చిమ్మ చీకటి నెలకొనడంతో రాత్రి వేళల్లో విష పురుగులు సంచరిస్తున్నాయని తెలిపారు. అడ్మిషన్ లో ఉన్న పేషెంట్లు మరణిస్తే, ఐపీ బిల్డింగ్ నుంచి రాత్రి వేళలో మార్చురీ గదికి శవాన్ని తరలించే సమయంలో ఎంఎన్ఓ లు, ఎఫ్ఎన్ఓలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఆప్రాంతంలో దాదాపు పది వీధిలైట్లు లేవని, చెట్లు గుబుర్లుగా ఉండడంతో విష సర్పాలు సంచరిస్తున్నాయని, తక్షణం వీధి లైట్లను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ నాయకులు, చేమూరు రవికుమార్, బి.రాజీవ్‌రెడ్డి, ఎం.మనోజ్ కుమార్, కే.వెంకటేశ్వర్లు రెడ్డి, ఎస్కే ఖాదర్ బి, పి.శ్యామల పాల్గొన్నారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా చర్యలు



**వింజమూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** బాల కార్మికులను పనిలో పెట్టుకున్నట్లయితే యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఏఎల్ఓ బి.శ్రీకాంత్ తెలిపారు. బుధవారం వింజమూరు పట్టణంలో మెకానిక్ వెల్డింగ్ కిరాణా దుకాణాలు ఇతర షాపులలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 నుండి 18 ఏళ్ళ మధ్య కౌమార్య కార్మికులుగా పరిగణిస్తామని 14 లోపల ఉన్న వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. మెకానిక్ షాపులు వెల్డింగ్ షాపులు వంటి ప్రమాదకర పనుల్లో 18 సంవత్సరాల లోపు వారిని నియమించుకోకూడదని ఆయన తెలిపారు. అలాగే ప్రతి దుకాణదారుడు కార్మికుల పేరు పుట్టిన తేదీ, పనిగంటల వివరాలతో కూడిన రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. రాత్రి 7 గంటల నుండి 8 గంటల మధ్య పిల్లలతో పని చేయించడం చట్ట విరుద్ధమని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌టీయుఏ ఎస్ఐడీ సతీష్‌బాబు, ఐసీడీఎస్ సిబ్బంది కే.సుమ, బి.శైలజ, చైతన్య, జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి మున్వర్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**కొడవలూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకట సుబ్బారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించే విధంగా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అదనపు క్లాసులు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.ప్రతి విద్యార్థిని విద్యార్థులు100 శాతం మంచి మార్కులు వచ్చే విధంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. మండలంలోని ప్రతి ఒక్క ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించడం వారు ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పూర్తి నివేదిక జిల్లా కలెక్టర్ కు అందిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని వసంతకుమారి, అంకయ్య, మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల బ్యాంక్ ఖాతాలు వాడుకలో ఉండాలి



**కోవూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బ్యాంక్ మేనేజర్లు, పంచాయతీ కార్యదర్శులతో సబ్ ట్రెజరీ అధికారి కిరణ్‌కుమార్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో శ్రీనివాసులు ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ శాఖల బ్యాంక్ ఖాతాలన్నీ వాడుకలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్‌యాక్టివ్‌గా ఉన్న ఖాతాలన్నీ వాడుకలోకి రావాలన్నారు. కోవూరు సబ్ ట్రెజరీ పరిధిలో 271 బ్యాంక్ ఖాతాలు ప్రస్తుతం ఇన్‌యాక్టివ్‌గా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్, డిప్యూటీ ఎంపీడీవో సురేష్, బ్యాంక్ మేనేజర్లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## సమస్యలు తీర్చకపోతే 16 నుంచి నిరవధిక సమ్మె



**కోవూరు,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక సూచనల మేరకు సొసైటీలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం విజయవాడలో ధర్నా కార్యక్రమం, వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మ డి జిల్లా సొసైటీ యూనియన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 2019 తర్వాత సహకార శాఖలో ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరినీ రెగ్యులర్ చేయాలన్నారు. తాము ఇచ్చి రోజులు నిరసన కార్యక్రమాలు చేపట్టినా ఇటు ప్రభుత్వంలో కానీ, అటు ఉన్నతాధికారుల్లో గానీ ఎటువంటి స్పందన లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్క రించకపోతే ఈ నెల 16 నుంచి సమ్మె చేపడతామన్నారు. అనంతరం నడిరోడ్డులో వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీల సీఈవోలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించండి గ్రామాభివృద్ధికి సహకరించండి



**సీతారామపురం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని 14 పంచాయితీలలో గ్రామస్తులు ప్రభుత్వ ఆదేశాల మేరకు పన్నులు, పన్నేతర బిల్లులు సకాలంలో చెల్లించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని డిప్యూటి ఎంపిడిఓ శివప్రసాద్‌రావు తెలిపారు. బుధవారం సీతారామపురం బిట్-1 సచివాలయంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసిమా ట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాలలో ఇంటి పన్ను నీళ్ళ పన్ను ఇతర పన్నులను ఫిబ్రవరి 14 వ తేదీలోపు చెల్లించాలని అన్నారు. అదే విధంగా నూతనంగా గృహాలు నేర్మించుకునే వారు పాత ఇంటిపై మరోక ఇళ్ళు నిర్మించుకునే వారు తప్పని సరిగా పంచాయితీ అనుమతులు తీసుకోవాలన్నారు. పన్నులు రికవరీలో స్దానిక ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు చొరవ తీసుకొని ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు.పంచాయితీలకు సంబందించిన ప్రభుత్వ స్దలాలను ఆక్రమించి నివాసాలు షాపులు లేదా ఇతర కట్టడాలనునిర్మించినట్లైతే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అక్రామణ దారులపై చర్యలు తీసుకొని కట్టడాలను కూల్చి వేయడం జరుగుతు ందనిఅన్నారు.ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పిడుగు రవీంద్ర పాల్గోన్నారు.

## అధికారులు నిరంతర పర్యవేక్షణ అవసరం వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

**కోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** స్వర్ణ గ్రామ శాఖల్లో కొత్తగా ప్రవేశ పెట్టిన మూడంచెల వ్యవస్ద అమల్లోకి వచ్చిందిని జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా అన్నారు. మంగళవారం స్దానిక తహిశీల్దార్ కార్యాలయాంలో జిల్లా కలెక్టర్ మండల స్దాయిలో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లా డారు. ప్రభుత్వం సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల అమలు బాధ్యత తీసుకోవాలన్నారు.భవిష్యత్‌లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన కోసం అనుసరించాల్సిన విధానలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్దం చేసుకోవాలన్నారు.ప్రతి రైతు ఈ క్రాప్ చేయించుకోవాలని ఆ దిశగా వ్యవసాయాధికారులు క్షేత్ర స్దాయిలో పని చేయాలని కోరారు. ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనల కార్యమ్రాలను పాల్గొనాలని సూచించారు.ప్రజా సమస్యలను అక్కడే అక్కడే పరిష్కరించి దిశగా మండల స్దాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావే శంలో తహి శీల్దార్ ,కె.జయజయరావు,ఎంపిడివో దిలీప్‌కుమూర్,వ్యవసాయాధికారి సుచ్చేంద్ర ప్రసాద్, ఎంఇఒ మస్తానయ్య, మండల స్దాయి అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు దుర్గారెడ్డిని కలిసిన పోసిన



**కావలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సిపి దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు పులిపాటి దుర్గారెడ్డి రాష్ట్ర పర్యటనలో భాగంగా బుధవారం కావలికి విచ్చేసిన సందర్భంగా వైఎస్ఆర్ సిపి దివ్యాంగుల విభాగం కావలి నియోజకవర్గ అధ్యక్షులు పోసిన వెంకట్రావు గౌడ్, నాయకులు సుబ్బారావులు ఆయనను కలిసి స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా పులిపాటి దుర్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగుల ఆర్థిక పరిస్థితులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉందని పెన్షన్ మంజూరు తొలగింపులో వివక్షతకు సదరన్ రీ వెరిఫికేషన్‌ల్లో కూటమి ప్రభుత్వం దివ్యాంగులను గందరగోళానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేదిశగా రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులను చైతన్యపరుస్తూ అర్హత కలిగిన ప్రతి ఒక్క దివ్యాంగుడు లబ్దిదారులుగా ఉండాలని ఆకాంక్షిస్తూ దృఢ సంకల్పంతో వైఎస్ఆర్ సిపి జగనన్న స్ఫూర్తితో దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం



**సైదాపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరుమాళ్ళపాడు గ్రామంలో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్‌లో భాగంగా రెండో విడతగా ప్రజా సమస్యలపై బుధవారం గ్రామ సభ లు నిర్వహించారు.ఈసందర్భంగా తహ సీల్దార్ ఎం.సుభద్ర వివిధ సమస్యలపై ప్రజల వద్ద నుంచి సుమారు 12 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రదీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఇందుపూరు కుటుంబాన్ని పరామర్శించిన అనిల్



**నెల్లూరు అగ్రికల్చర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. వారి కుటుంబాన్ని మాజీ మంత్రి వైసీపీ నేత అనిల్ కుమార్ యాదవ్ బుధవారం పరామర్శించారు. స్వర్గీయ శ్రీనివాసులురెడ్డి తనయుడు, ప్రస్తుత నరసింహకొండ దేవస్థాన చైర్మన్, అచ్యుత్ శంకర్‌రెడ్డిని పొట్టేపాలెంలోని వారి స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. స్వర్గీయ ఇందుపూరు శ్రీనివాసులురెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## జాకీర్ లేడన్న విషయాన్ని జీర్ణించుకోలేకున్నా



**నెల్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త –వైద్యం :** తెలుగు దేశం పార్టీకి ఎనలేని సేవలందించి చిన్న వయసులోనే అకాల మరణం చెందిన జాకీర్ లేడు అన్న విషయాన్ని జీర్ణించుకోలేకున్నామని ఆయన లేని లోటు ఆ కుటుంబానికి పార్టీకి తీరనిదని వేమిరెడ్డి విజయ భాస్క ర్‌రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని స్థానిక పెద్ద బజార్ సెంటర్ నందు ముసవిర్, ముసద్దిక్ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన జాకీర్ సంస్మరణ సభకు వీబీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాకీర్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. జాకీర్ లేని లోటు తీరనిదని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో టీడీపీ నేత ఏసీ సుబ్బారెడ్డితో కలిసి పేదలకు భోజనాలు వడ్డించారు. ఈ సంస్మరణ సభలో పలువురు కార్పొరేటర్లు , ముస్లిం మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

## శరవేగంగా డ్రైనేజీ పనులు



**వింజమూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ప్రజల దశాబ్దాల కష్టాలకు డ్రైనేజీ నిర్మాణ పనులతో మోక్షం కలగనుంది. స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం సమీపంలోని ప్రధాన రహదారి నుండి సిద్దార్థ నగర్ వరకు చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రస్తుతం అత్యంత వేగంగా జరుగుతున్నాయి. సుమారు కోటి 17 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పనులకు నుడా నిధులు 87 లక్షలు కాగా ఎంపీపీ గ్రాంట్ నుండి మరో 30 లక్షలు డ్రైనేజీకి నిధులు వెచ్చిస్తున్నారు. బుధవారం ఎంపీపీ వనిపెంట హైమావతి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డిలు జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షపు నీరు మురుగునీరు రోడ్లపైనే నిలిచిపోయేది అని గుర్తు చేశారు. దీని వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలు అసౌకర్యాలు ఎదుర్కొనే వారని తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు ఇబ్బందులు గమనించి ప్రత్యేక చొరువతో ఈ నిధులు మంజూరు చేయించారని తెలిపారు. రానున్న వర్షాకాలంలోపు పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనే లక్ష్యంతో ఈ పనులను చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే తోడ్పాటుతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ డ్రైనేజీ నిర్మాణం పూర్తి అయితే సిద్దార్థ నగర్‌తో పాటు గంగంబిట్ట పాతూరు ప్రజలకు మురుగునీటి ముప్పుతప్పుతుందన్నారు.

## పేదల కళ్ళల్లో వెలుగు రేఖలు



**వింజమూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత పేద ప్రజలు ఎదుర్కొంటున్న కంటి సమస్యలు తొలగి వారి కళ్ళల్లో వెలుగులు నింపుతున్న వీపీఆర్ నేత్ర పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో మంది కంటి సమస్యలతో బాధపడుతూ దూర ప్రాంతాలకు వెళ్లి కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజానీకాన్ని గుర్తించి వీపీఆర్ ఫౌండేషన్ అధినేత నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోవూరు ఎమ్మెల్యే ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు చేసిన ప్రయత్నం పేద కంటి రోగుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవడం అంటే ఎంతో వ్యయ ప్రయాసలకు గురి కావాల్సి వస్తుంది. అంతే కాకుండా అంతటి ఆర్థిక స్థోమత లేక ఏదో విధంగా సర్దుకుని పోవాలని ఉద్దేశంతో ప్రజలు ఉంటున్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈ వీపీఆర్ నేత్ర కంటి వైద్య శిబిరం ద్వారా ఎంతో మంది ఉచితంగా పరీక్షలు చేయించుకుని అద్దాలు అందుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నట్లు పలువురు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం వింజమూరులోని గంగమిట్ట గ్రామంలో జరిగిన ఈ శిబిరానికి సుమారు 250 మంది కంటి రోగులు హాజరు కాగా వారిని పరీక్షించి 140 మందికి కంటి అద్దాలను అందజేసినట్లు ఫౌండేషన్ చీఫ్ కోఆర్డినేటర్ ఎన్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సొసైటీ డైరక్టర్ కోడూరు నాగిరెడ్డి,చేజర్ల భాస్కర్‌రెడ్డి,తిరుపతి ఆచారి ,ఎమ్మెస్ నాయుడు, పి.మాల్యాద్రి, సీఎం ఖాజావలి, గురజాల గోపి, షేక్ ఖాజామస్తాన్, అబ్దుల్ నబీ,కేఎస్ నాయుడు, ఇమ్రాన్ అంబటిశ్వర్‌రెడ్డి, మద్దూరు నాగేశ్వర్‌రెడ్డి, పెంచలరావు తదితరులు ఉన్నారు.

## బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ లో సమర్పణ దివాస్



**బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ ఏరియాలోని టెంకాయతోపు ఏరియాలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దిన్‌దయాళ్ ఉపాధ్యాయ గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ఆలూరు నాగవేణి, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్లపల్లి మహేష్ నాయుడు, మహిళా మోర్చ అర్బన్ అధ్యక్షురాలు జడపల్లి రమణమ్మ, బిజెవైఎం అర్బన్ అధ్యక్షులు తానా మణికంఠ, అర్బన్ కార్యదర్శులు గాదంశెట్టి సురేష్, బొందిలి శాలినిరాణి,కాసా వెంకట్‌నాగార్జున, నాయ కులు, కార్యకర్తలు ,స్దానిక మహిళలు పాల్గోన్నారు.

## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఏర్పాటుకు టెండర్లు



**చిల్లకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండలంలోని తూర్పు కనుపూరు గ్రామం నందు వెలసివున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంలో బుధవారం జరిగిన జాతర సందర్భంగా రెండవ దఫా వేలంపాటలు జాతర సందర్భంగా ఏర్పాటు చేయు వివిధ పనులకు స్టీల్ టెండర్లు నిర్వహించారు. టెంకాయలు జాతరలో అమ్ముకునేందుకు 8 లక్షల 90 వేలు, తాత్కాలిక అంగళ్ల ఏర్పాటుకు 22 లక్షలు పూలు పూలమాలు అమ్ముకునేందుకు 40 వేలు వేయికళ్ల కొండలు 4,87,000కి వాడుకోవడం జరిగింది. అందులో శ్రీ అమ్మవారి తాయితులు, దారాలు, తలనీలాలు హక్కు వాయిదా పడగా మిగిలిన లైసెన్స్ హక్కులకు హెచ్చుపాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరథరామిరెడ్డి, ఈవో కే నవీన్ కుమార్, ఇన్స్పెక్టర్ సుధీర్, ధర్మకర్త మండలీ సభ్యులు, పాటదారులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని నవాబ్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఆత్మహత్య సంఘటన చోటుచేసుకుంది. మధ్యాహ్నం 3 గంటల సమయంలో, స్థానిక కుసుమ హరిజనవాడ ప్రాంతానికి చెందిన బుద్దబత్తిన రాజేష్ (32) ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు లారీ డ్రైవర్‌గా జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన చెందిన శైలజని ప్రేమ వివాహం చేసుకొని జీవిస్తూ, మద్యానికి బానిసై, వ్యక్తిగత జీవితంపై విసుగు చెంది, తన నివాస గృహంలో సీలింగ్ హుక్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మృతుడి భార్య ఫిర్యాదు మేరకు నవాబుపేట పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, విచారణ చేపట్టారు.

## దోమల నివారణపై ఫాగింగ్ చర్యలు



**సైదాపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనంతమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో ముందు జాగ్రత్త చర్యగా దోమలు వ్యాప్తి చెందకుండా నివారించేందుకు పంచాయతీ కార్యదర్శి చంద్రమోహన్, గ్రామ నాయకులు దామోదర్‌నాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఫాగింగ్ చర్యలు చేపట్టారు. అనంతమడుగు పంచాయతీ పరిధిలో దోమల వల్ల ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ఫాగింగ్ చర్యలు చేపట్టడం జరిగిందని, పంచాయతీ కార్యదర్శి చంద్రమోహన్ తెలిపారు.

## ప్రాణాధారమైన ఎముక మజ్జ మార్పిడి శస్త్రచికిత్సకు సిద్ధమైన ఆరు సంవత్సరాల తలసేమియా బాధితుడు





**నెల్లూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త వైద్యం :** తలసేమియా వ్యాదితో బాధపడుతున్న ఆరు సంవత్సరాల బాలుడు తన తమ్ముడి ఎముక మజ్జ (bone marrow) సరిపోవడంతో కొత్త జీవితాన్ని ప్రారంభించ బోతున్నాడు.నర్రవాడ మండలం తేడ్డుపాడు గ్రామానికి చెందిన టి. అన్విత్ అనే ఆరేళ్ల బాలుడికి తలసేమియా మేజర్‌గా గుర్తించబడి తమ తల్లిదండ్రులు మరియమ్మ, ఎలియాజ్ లు, గత మూడు సంవత్సరాలుగా వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు . మార్చి 2023 నుండి క్రమం తప్పకుండా నెల్లూరులోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (RCS) తలసేమియా హిమోఫిలియా డే కేర్ వింగ్ ద్వారా ఉచిత రక్త మార్పిడి మరియు అవసరమైన మందులు అందించడం జరుగుతుందని రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు . దీర్ఘకాలిక చికిత్సలో భాగంగా, ఎముక మజ్జ మార్పిడి సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు అతని మూడేళ్ల తమ్ముడు మోక్షిత్ కు పరీక్షలు నిర్వహించారు. పరీక్షల ఫలితాల్లో మోక్షిత్ ఎముక మజ్జ పూర్తిగా సరిపోవడం కుటుంబ సభ్యులకు, వైద్య బృందానికి ఊరట కలిగించింది. ఈ నేపథ్యంలో అన్విత్ కు బెంగళూరులోని భగవాన్ మహావీర్ జైన్ ఆసుపత్రి (BMJH)లో ఎముక మజ్జ మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ శస్త్రచికిత్సకు సుమారు రూ. 35 లక్షల వ్యయం అవుతుందని అంచనా. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు శస్త్రచికిత్సకు సిఫార్సు చేయడం కుటుంబానికి ఎంతో ఊరట కలిగించింది. ఫిబ్రవరి 16న అన్విత్ ను ఆసుపత్రిలో చేర్చి శస్త్రచికిత్సకు ముందు అవసరమైన పరీక్షలు, సన్నాహాలు చేపడతారని వివరించారు . శస్త్రచికిత్స విజయ వంతమైతే అన్విత్కు ఇకపై తరచూ రక్త మార్పిడి అవసరం ఉండదని, ఇతర పిల్లల మాదిరిగానే సాధారణ జీవితం గడపగలడని ఐఆర్సీఎస్ థలసేమియా కేర్ సెంటర్ వైద్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా నిరంతర సహాయం అందించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అన్విత్ తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుమారుడికి ఉచిత వైద్యం, మార్గదర్శకత్వం మరియు మానసిక బలాన్ని అందించినందుకు సంస్థ సేవలను వారు అభినందించారు. ఈ కార్యక్రమం లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్, శ్రీ వాకాటి విజయ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ చమర్తి జనార్ధన్ రాజు, కోశాధికారి శ్రీ సురేష్ కుమార్ జైన్ రాష్ట్ర శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీ దాకారపు రవి ప్రకాష్, సభ్యులు శ్రీ యాలమూరి రంగారావు, శ్రీ దాసరి రాజేంద్ర ప్రసాద్, శ్రీ బయ్యా ప్రసాద్, శ్రీ యడవలి సురేష్, శ్రీ కలికి శ్రీహరి రెడ్డి, శ్రీ గుణపాటి ప్రసాద్ రెడ్డి, తలసేమియా కోఆర్డినేటర్ డాక్టర్ సీత, ఎగ్జిక్యూటివ్ సేవా మెంబర్ బై. పర్వీన్, అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హరిత మరియు సిబ్బంది పాల్గొన్నారు..

## టిఆర్‌ఆర్ కాలేజీలో ఎన్‌సీసీ పునరుద్ధరణకు కృషి చేస్తున్న విపిఆర్‌కు కృతజ్ఞతలు

**ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కాలేజీ ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు**

**అడిగిన వెంటనే కేంద్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నారు**

**ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేస్తున్నారు**

**నెల్లూరు ఫిబ్రవరి 11ప్రభాతవార్త వైద్యం** ఎమ్మెల్యే ఇంటూరి, కాలేజీ ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు కందుకూరులోని ప్రముఖ టిఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో రద్దయిన ఎన్‌సీసీ యూనిట్‌ను పునరుద్ధరించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ కట్టుబడి పనిచేస్తున్నారని, ఆయన కృషితో త్వరలోనే ఎన్‌సీసీ యూనిట్ ఏర్పాటు అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టిఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సమస్యను తెలిపిన వెంటనే స్పందించిన ఎంపీకి కళాశాల సిబ్బంది, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఎన్‌సీసీ పునరుద్ధరణతో కళాశాలలో చదువుతున్న ఎంతోమందికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగ ఉపాధి అవకాశాల మెరుగుదల వంటి అనేక అంశాల్లో ఎన్‌సీసీ ఉపయోగపడుతుందని చెప్పారు. నేడు విద్యార్థుల కలలకు రెక్కలు వస్తున్నాయని, పోలీసు, ఆర్మీ, నేవీ వంటి రంగాల్లో రాణించేందుకు ఉపకరిస్తుందన్నారు.

## ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కోవూరు,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు బుధ వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హాజరయ్యారు. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగంలో పాల్గొన్న ఆమె ప్రభుత్వం ప్రక టించిన అభివృద్ధి,సంక్షేమ ప్రణాళికలను స్వాగతించారు. రాష్ట సర్వతో ము ఖాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ బడ్జెట్ దిక్సూచిగా మారుతుందని స్పష్టం చేశారు.బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా ముఖ్యంగా మహిళా సంక్షేమం,గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేయాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## సాగర్ మిత్ర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎంపీ విపిఆర్‌కు ధన్యవాదాలు

**చిన్న స్థాయి ఉద్యోగుల జీవితాలపై ఒక నమ్మకం కల్పించారు మా సమస్యలను కేంద్ర స్థాయిలో ప్రస్తావించారు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి రుణపడి ఉంటాం Ap సాగర్ మిత్ర ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల వెల్లడి**

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** సాగర్ మిత్ర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి తాము ఎప్పుడూ రుణపడి ఉంటామని ఏపీ సాగర మిత్ర ఎంప్లాయిస్ యూనియన్ నెల్లూరు అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లక్ష్మీయ్య, సభ్యులు స్వప్న, ఆశ్రిత, లక్ష్మీతదితరులు అన్నారు. తక్కువ జీతానికి పనిచేసే తమ జీవితాలపై ఒక ఆశ కల్పించేలా కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ దృష్టికి తమ సమస్యలు తీసుకువెళ్లడంపై వారు బుధవారం ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 15 వేలకు పనిచేసే తమ సమస్యలపై స్పంచించిన ఎంపీకి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. సాగర్ మిత్రల సేవలపై కేంద్ర మంత్రికి వివరించారని, తమ సేవలను కొనసాగించేలా చూడటం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## తెలుగు బాప్టిస్ట్‌చర్చ్‌లో ఘనంగా బిషప్ కాన్సెక్రేషన్ కార్యక్రమం



**నెల్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త–విద్య :** నగరంలోని స్థానిక మూలాపేట ది సెకండ్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో బిషప్ కాన్సెక్రేషన్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. బిషప్ డాక్టర్ గాలి జెర్మియా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనాడ్ అధ్యక్షులు పాల్ సుందరశేఖరన్,కార్యదర్శి స్టీఫెన్, బిషప్ సంసన్‌దాసస్, బిషప్ శ్రీనివాసరావ్,బిషప్ జయసీలన్, ప్రేమ్‌కుమార్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొని సెఫీనియమావళిని అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా సుదీర్ఘకాలం దైవ పరిచర్యలో కొనసాగిన పలువురు దైవ జనులకు బిషప్ కాన్సెక్రేషన్‌ను ప్రదానం చేశారు. అలాగే రెవరెండ్ డాక్టర్ సాదేపల్లి ప్రేమ్‌కుమార్, ఆశామీనన్, ప్రకాష్‌లు ప్రత్యేక క్యాసిక్ దరించి సర్టిఫికేట్స్ ప్రధానం చేశారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సెఫీ డేయాసీస్ ఇండియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా పాల్గొని ప్రార్ధనలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ డాక్టర్ రాజశేఖర్‌దాసరి, రెవరెండ్‌డాక్టర్ బాస్కరయ్య, సురేంద్రబాబు, బర్నాబాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి



**బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో ఇసుక ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకొని సిఐ శ్రీనివాసులురెడ్డి, ఎస్ఐ సంతోష్‌రెడ్డి సంఘటనా స్థలా న్ని పరిశీలించారు. షేక్ రసూల్ (64) అనే వ్యక్తి జొన్నవాడ పెన్నా నదిలో ట్రాక్టర్ నడుపుతుండగా ప్రమాదవశాత్తుతనంతట తానుగా ట్రాక్టర్ కింద పడిపోయి ట్రాక్టర్ టైర్లు ఎక్కడంతో మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను విజయవంతం చేయాలి



**కావలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** 13న జిల్లాకలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని ఎస్టీఊ జిల్లా అధ్యక్షులు ఎం.సుదర్శనం బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మేనిపెస్టో హామీల సాదన కోసం ఎస్టీయూ దశల వారి పోరాటాన్ని విజయవంతం చేయాలన్నారు. పిఆర్సి కమిషన్ నియమించి 30శాతం మద్యంతర భృతి ప్రకటించాలన్నారు. రూ.34వేల కోట్ల దీర్ఘకాలిక ఆర్థిక బకాయిలు చెల్లింపులకు రోడ్‌మ్యాప్ ప్రకటించి వెంటనే బకాయిలను ఉద్యోగులకు చెల్లించాలన్నారు. పెండింగ్ డిఏలను ప్రకటించి 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విదానం వర్తింప చేయాలన్నారు. సిపిఎస్,జిపిఎస్ విదానాన్ని రద్దు చేయాలన్నారు. విద్యాశాఖలో పనిచేస్తున్న వారందరిని రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు కె.రాజ్‌కుమార్, ఏ.రాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి.రవి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.సురేష్. ఏ.రామారావు, ఉపాధ్యక్షులు వి.చిరంజీవి, పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.ఖాదర్‌బాషా, జిల్లా కన్వీనర్ ఎస్.మల్లికార్జున్, జలదంకి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సునీల్, ఇ.హరిబాబు పాల్గొన్నారు.

## నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం



**కావలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏపి పార్వర్డ్‌బ్లాక్ జిల్లా కార్యదర్శి పాశం నరసింహరావుకోరారు. స్థానిక ట్రంక్‌రోడ్డులోని పార్వర్డ్‌బ్లాక్ కార్యాల యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాటాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పూర్తిగా సాధించుకున్న హ క్కులను కాలరాసే విధంగా పరిపాలిస్తున్నారని వారి నిరంకుళ పాల నకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వామపక్షపార్టీలు నేడు సమ్మెకు పిలు పునిచ్చాయని ఈ సమ్మెను విజ యవంతం చేయాలని ఆయన కోరారు. కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్‌కోడ్స్ విదానాలను తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలనితెలిపారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికునికి 200రోజులు పనికల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని కార్మిక కర్షక విద్యార్థి మేధావులందరూ పాల్గొని ఐక్యంగా విజయవంతం చేయాలని కోరారు. పార్వర్డ్‌బ్లాక్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఏపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సహచర ప్రజాప్రతినిధులతో కలసి బుధవారం పాలొన్నారు. ఈసందర్బంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజాసమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యంగా ఈ బడ్జెట్ సమావేశాలు నిర్వహించబడుతున్నాయని గవర్నర్ పేర్కొన్నారు. ఈ సందర్బంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి స్పందిస్తూ బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కీలక నిర్ణయాలు తీసుకునే వేదికగా నిలవాలని ఆశాబావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు మరింత మేలు చేసేలా చర్చలు జరపాలని, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## భూ సమస్యలు పరిష్కారమయ్యేదెప్పుడు..?



**దగదర్తి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** రెవెన్యూ సమస్యలపై గ్రామ సభలు నిర్వహించడమే కానీ శాశ్వతంగా భూ సమస్యలను పరిష్కారం అయ్యేది ఎప్పుడని అనంతవరం గ్రామ రైతులు డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మీని ప్రశ్నించారు. గ్రామలో ఒక నెలలో నాలుగు పర్యాయాలు గ్రామ సభలు నిర్వహించి గ్రామంలోని భూసమస్యలను పూర్తిగా పరిష్కరిం చాలని కూటమి ప్రభుత్వం ప్రత్యేక గ్రామ సభలను నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా బుధవారం అనంతవరం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సమస్యలపై గ్రామసభ నిర్వహించారు. రైతుల వద్ద నుండి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా పలువురు రైతులు ఇప్పటికి పలుమార్లు తమ సమస్యలను పరిష్కరించమని వినతులు అందించిన ఇప్పటికి పరిష్కరించలేదని డిప్యూటీ తహసీల్దార్‌కి తెలిపారు. గతంలో జరిగిన రీ సర్వేలో తప్పులు తడకగా రికార్డులలో నమోదులు జరిగాయని వాటిని సవరించాలని ఆమెను కోరారు. డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ అనంతవరం గ్రామంలో నెలకొన్న భూసమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రియాంక, వీఆర్వో దాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**కోట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరిరక్షణ కోసం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ కోఆర్డినేటర్ హైమావతి కోరారు. బుధవారం స్థానిక ఎంఆర్‌సి భవనంలో అంగన్‌వాడీ సహాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హైమావతి మాట్లాడుతూ పౌష్టికాహారం సంపూర్ణ ఆరోగ్యానికి పునాదివంటిదన్నారు. కార్బొహైడ్రేడ్లు, ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు సమపాళ్లలో ఉన్న ఆహారం శరీరం ఎదుగుదల, రోగ నిరోధక శక్తికి దీర్ఘాయువుగా నిలుస్తుందన్నారు. ప్రతిరోజు ఆకుకూరలు, పండ్లు, తృణ ధాన్యాలు, పప్పు ధాన్యాలు తీసుకోవడం ద్వారా పౌషకాహార లోపాలు నివారించవచ్చన్నారు. అంగన్‌వాడీ సహాయకులు పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ



**అనుమసముద్రంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండలంలోని కెజిబివి విద్యాలయంలో బుధవారం 10వతరగతి, ఇంటర్ విద్యార్థులు మొత్తం 110మందికి విద్యాసామాగ్రిని, పరిక్షలకుఅవసరమైన విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఆత్మకూరు ప్రముఖ వైద్యులు డాక్టర్ షకీలా విద్యార్థులకు ఈ సామాగ్రిని విశ్రాంత ఉపాధ్యాయుడు సాదిక్‌హుసేన్ ద్వారా అందజేశారు. తొలుత 10వ తరగతి విద్యార్థులు సరస్వతీదేవి పూజ చేశారు. ఉపాధ్యాయులు ఆశీస్సులు పొందారు. పాఠశాల ప్రిన్స్‌పాల్ లక్ష్మమ్మ, పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్ సురేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 19న మెగాజాబ్ మేళ



**ఆత్మకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** పట్టణంలో 19న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు ఆర్‌డిఓ బి. పావని తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని ఆం ధ్ర ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో 19న ఉదయం 9గంటలకు ఈజాబ్‌మేళా ప్రారంభమవుతుందని , వివిధ కంపెనీలు ఈ జాబ్‌మేళాకు హాజ రవుతారని ఆత్మకూరు ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఓ బి.పావని తెలిపారు. తమ పేర్లను వైబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆర్‌డిఓ తెలిపారు.

## ఉత్సవాల ఏర్పాట్లు పకడ్బందిగ ఉండాలి : ఎస్ఐ లతీవున్నీష



**జలదంకి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాట్లు పకడ్బందీగ చేపట్టాలని ఎస్ఐ లతీవున్నీష తెలిపారు. జలదంకి జానకి రామలింగేశ్వరస్వామి దేవస్థాన ఉత్సవ ఏర్పాట్లను బు దవారం ఎస్ఐ పిరశీలించింది. ఈసందర్బంగ తెప్పోత్సవం నిర్వహించే తూర్పు దొరువు, ఆలయ ప్రాంగణం తదితరాలను ఆమె చూసింది. ఆయల కమిటి చైర్మన్ కూరపాటి దయాకర్‌రెడ్డి, సభ్యులు, ఉత్సవాల రథసారది సోమశిల ప్రాజెక్ట్ కమిటి వైస్‌చైర్మన్ పులిగుంట మదుమోహన్‌రెడ్డిలతో సమావేశమై పలు సూచనలు సలహాలు ఇచ్చింది. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదే సమయంలో ప్రశాంతంగ ఉత్సవాలు జరిగే విదంగ వుండాలని ఆదేశించారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

**కోవూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడేతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కోవూరు మండలంలో అన్ని పంచాయతీల్లో 26-12-2025 నుంచి 24-1-2026 వరకు ఉపాధి హామీ నిధులతో జరిగిన వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈ ప్రజావేదికలో చర్చించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది హాజరు కావాలని పేర్కొన్నారు.

## తహసీల్దార్‌ను పరామర్శించిన నేతలు



**కోవూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య సతీమణి సీహెచ్ స్వాతి ఇటీవల మృతిచెందడం విధితమే. ఈ మేరకుబుధవారం కేశవరం గ్రామంలో కోవూరు మండలానికి చెందిన పలువురు నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొని స్వాతి చిత్ర పటానికి పూలామల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ నరసింహులు, రవింద్రబాబు, మండల పార్టీ అధ్యక్షు డు సుధాకర్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, నేతలు సీహెచ్ చిన్నయ్య, బాల రవి, ఎం. సుధాకర్, ఎన్. వెంకట్, తదితరులు ఉన్నారు.

## బిట్రగుంటకు చేరుకున్న సిఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీ



**బిట్రగుంట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలులో భాగంగా పశ్చిమ బెంగాల్లోని బక్ హాలీ నుండి కేరళలోని కొచ్చి వరకు సిఐఎస్ ఎఫ్ వందేమాతరం కోస్టల్ సైక్లాథాన్ 2026 సైకిల్ ర్యాలీ ఉదయం బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేరింది. 25 రోజుల పాటు 6553 కిలోమీటర్లు రెండు టీంలు తూర్పు, పశ్చిమ తీర రేఖ గుండా తీర ప్రాంత నగరాలని కలుపుతూ కోస్టల్ సెక్యూరిటీని ప్రమోట్ చేస్తూ సాగుతుంది. ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం భారత దేశ తీర ప్రాంత రక్షణ మరియు నిఘా మీద అవగాహన పెంచటం. జనవరి 28 న ప్రారంభమైన ఈ ర్యాలీ తొమ్మిది కోస్తా రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత పాలిత ప్రాంతాల మీదుగా సాగుతూ ఫిబ్రవరి 22 న రెండు టీముల కలయిక తో కొచ్చిలో ముగియనుంది. ఈ సంవత్సర థీమ్ "సురక్షిత తీరం సమృద్ధి భారత్ ". ఈ కార్యక్రమంలో సి ఐ ఎస్ ఎఫ్ అసిస్టెంట్ కమాండంట్స్, మహిళాసైక్లిస్ట్ బృందంతో కూడిన మొత్తం 65 మంది సైకిలిస్టో మొత్తం 135 మంది సి ఐ ఎస్ ఎఫ్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనాగేశ్వరస్వామి ఆలయంలో ధ్వజారోహణ

**కొడవలూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వెలిసియున్న శ్రీ కామాక్షితాయి సమేత నాగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ధ్వజారోహణ వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు ఉదయం అభిషేకాలు, అర్చనలు,సాయంకాలం చందనాలంకరణ వైభవంగా చేశారు. భక్తులు స్వామి అమ్మవారు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా బొగడపు పిచ్చయ్య, సుబ్బమ్మ జ్ఞాపకార్థంతో కుటుంబ సభ్యులు, చిన్నంబేటి మధు, శ్రీదేవి లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బండారు ఆదిశేషయ్య శర్మ,నాగరాజు శర్మ, సునీల్ శర్మ, గంద్రకోట శివకుమార్ శర్మ, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీనదయాళ్‌కుఘన నివాళులు



**కోవూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ప్రపంచంలో ఏ దేశంలో కూడా ఏకాత్మత మానవతా సిద్ధాంతం ఒక్క బీజేపీలో మాత్రమే ఉందని వ్యక్తిత్వ ప్రయోజనాల కన్నా సమాజ హితమే ముఖ్య మని ప్రబోధించేదే ఈ సిద్ధాంతమని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పి. సుబ్బారావు, పేర్కొన్నారు. కోవూరులోని భారదీ య జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం జనసంఘ్ సిద్ధాంత కర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 58వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంత్యోదయ విధానాన్ని రూపొందించి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీకి పటిష్ట పునాధులు వేసిన మహనీయుడు ఆయనే అన్నారు. భౌతిక వాద సిద్ధాంతాలను మనిషిని ఆర్థిక జీవిగా మాత్రమే పరిగణించి అతని భౌతిక అవసరాలను తీరిస్తే సరిపోతుందని భావించడమేనని అప్పట్లోనే ఆ మహనీయుడు విశ్లేషించారన్నారు. సమాజ హితమే ముఖ్యమని ప్రబోధించే సిద్ధాంతం అన్ని రాజకీయ పార్టీల సిద్ధాంతాల కంటే శ్రేష్టమైనదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గాదిరాజు చక్రవర్తి, మాజీ మండలాధ్యక్షుడు ఐ. రఘురామయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ప్రదాన కార్యదర్శి జయచంద్ర, కార్యదర్శి డి. శ్రీనివాసులు, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు ఎన్. రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు కె. మురళి,, వంశీ, తదితరులు ఉన్నారు.

## ఏపీఐఐసీ చైర్మన్ రామరాజును కలిసిన కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ ఎం.రామరాజుని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ఆమంచర్ల గ్రామంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చేపట్టిన ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి పనులపై ఈ సందర్భంగా చర్చించారు. 59.61 ఎకరాలలో రూ.13 కోట్లు 26 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు మంజూరు చేసినందుకు, మొదటి దశలో 29.62 ఎకరాలలో రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ సదుపాయాల పనులు పూర్తి చేసేందుకు సహకరించినందుకు రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ ఎం.రామరాజుకి నెల్లూరు రూరల్ ప్రజల తరపున కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన 30 ఎకరాలలో రెండవ దశ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆయన కోరగా, దీనికి రామరాజు గారు సానుకూలంగా స్పందించారు. అతి త్వరలో రెండవ దశ పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇండస్ట్రియల్ పార్క్ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందితే ప్రాంతీయ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, నెల్లూరు రూరల్ ప్రాంత అభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని నాయకులు పేర్కొన్నారు.

## బట్వాడిపాలెం సెంటర్‌లో ఐలాండ్, బ్యూటిఫికేషన్ పనుల పరిశీల



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూ.27 కోట్లతో చేపట్టిన 240 అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 36వ డివిజన్ పరిధిలోని బట్వాడిపాలెం సెంటర్‌లో రూ.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఐలాండ్, బ్యూటిఫికేషన్ పనులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నగర కార్పొరేషన్, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బట్వాడిపాలెం సెంటర్ అభివృద్ధితో ఆ ప్రాంతానికి సరికొత్త అందం చేకూరడంతో పాటు రహదారి భద్రత కూడా మెరుగుపడుతుందని తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చేలా ఉంటాయని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఖర్చవుతుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి నెల్లూరు రూరల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని వెల్లడించారు.

## వేపినాపి పిహెచ్‌సి హెల్త్ సూపర్‌వైజర్‌గా పోలు కిషోర్ కుమార్



**రాపూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్(మేల్)గా పోలు కిశోర్ కుమార్ బుదవారం భాద్యతలు స్వీకరించారు. తిరుపతి జిల్లా, రామాపురం పిహెచ్‌సిలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కిశోర్ కుమార్ పదోన్నతిపై వేపినాపి పిహెచ్‌సికి వచ్చారు. ఈ సందర్బంగా పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారిని కలుసుకోని తన నియామక పత్రాన్ని ఆందజేసి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా వైద్యాధికారిణి డాక్టర్ ప్రమీలా రాజకుమారి మాట్లాడుతూ విదినిర్వహణలో భాద్యతగా వ్యవహరించి మండలంలో ప్రజలకు ఆరోగ్య శాఖ సేవలు, సక్రమంగా ఆందేలా చూసుకోవాలని సూచించారు.

## కంటి పరిక్షలను నిర్వహించుకున్న విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ




**రావూరు, ఫిబ్రవరి11ప్రభాతవార్త** మండల కేంద్ర మైన రాపూరులోని సివికె ప్రభుత్వ జూనియర్ కళాశా లలోని విద్యార్దులకు అవసరమైన కంటి అద్దాలను కంటి వైద్య సహాయ నిపుణులు గురవయ్య బుదవారం, కళాశాలప్రిన్స్‌పాల్ క్రిష్ణవేణి ఆధ్యర్యంలో పంపిణీ చేశారు. గత నెలలలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ కళాశాలలో విద్యా ర్ధినీలకు గురవయ్య కంటి పరిక్షలను నిర్వహించారు. ఆ సమయంలో కళాశాలలో 11 మంది విద్యార్దులకు కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. ఈ మేరకు వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు బిట్1 యం.యల్.హెచ్.పి పి.సురేఖ, ఆరోగ్య కార్యకర్త జి.హరిత, ఎన్.ఎస్.ఎస్ అధికారి జి. సాయికిరణ్, కళాశాల ఆధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్దులు తదితరులున్నారు.

## గూడూరును రెవెన్యూ డివిజన్‌గా కొనసాగించండి

### - జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నేతలు



**నెల్లూరు, కలెక్టరేట్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** బ్రిటిష్ కాలం నుండి రెవెన్యూ డివిజన్‌గా కొనసాగుతున్న పురాతనమైన గూడూరును రెవిన్యూ డివిజన్‌గా కొనసాగిం చాలని నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లును వినతి పత్రం ద్వారా కోరినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వము జిల్లాల విభజన పేరుతో గూడూరు ను ముక్కలు చెక్కలు చేయడమే గాక, అంతకుమించి ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం అడ్డగోలుగా గూడూరును చిలవులు పలుపలు చేసిందని వాపోయారు. తద్వారా మూడు మండలాలతో కూడిన గూడూరు రెవెన్యూ డివిజన్ హోదా కోల్పోవాల్సి వస్తుందని, అనేక వనరులు రైల్వే జంక్షన్, సహజ వనరులు, వ్యాపార, వాణిజ్యపరంగా ఎంతో అభివృద్ధి చెందిన గూడూరు, రెవెన్యూ డివిజన్ హోదా కోల్పోతుందని, కావున ప్రభుత్వము వెంటనే చొరవ తీసుకొని దగ్గర్లోనున్న సైదాపురం, మనుబోలు మండలాలను గూడూరులో కలిపి రెవిన్యూడివిజన్‌గా కొనసాగించాలని గూడూరు ప్రజల పక్షంగా విజ్ఞప్తి చేశారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఒక్కొక్కటిగా ప్రభుత్వ శాఖలు గూడూరు నుండి తరలిస్తున్నారని, విద్యార్థులకు మహిళలకు రైతులకు రెవిన్యూ డివిజన్ లేకపోవడం ఎంతో నష్టాన్ని ఆవేదన కలిగిస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఎంతో సెంటిమెంట్ తో కూడిన ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని సైదాపురం మనుబోలు మండలాలను గూడూరులో కలిపి రెవిన్యూ డివిజన్‌గా కొనసాగించాలని డిమాండ్ చేశారు. రూరల్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, బుచ్చి మండల కాంగ్రెస్ నాయకులు కిషోర్, లీగల్ సెల్ సుధీర్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్ఫాన్, ఎన్ఎస్‌యుఐ రాజా తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ వ్యాధి నివారణకు అందరూ సహకరించండి



**నెల్లూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త – వైద్యం** లెప్రసీ వ్యాధిని పూర్తిగా రూపుమాపాలన్న లక్ష్యంతో లెప్రసి ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఎస్‌కే ఖాదర్ వలీ నెల్లూరులో వాడవాడలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాఉ. ప్రస్తుత ఆయన నగరంలోని పలు పాఠశాలలను సందర్శించి విద్యార్థులను చైతన్యం చేస్తున్నారు. బుధవారం ఆయన నగరంలోని దర్గామిట్ట ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళా కళాశాలలో లెప్రసీ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాధి లక్షణాలు, చికిత్సా విధానం, వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు తదితర అంశాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. లెప్రసీ వ్యాధిని రూపుమాపేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీహెచ్ వార్డుమెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాలిని, పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పాపమ్మ, డీపీఎంఓ డాక్టర్ బీవీ సుబ్బయ్య, ల్యాబ్ టెక్నీషియన్ ఎస్‌కే రసూల్, జేవీ ఆర్ కాలనీ అర్బన్ ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిత్వంతో వికశించిన మహోన్నతుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ



**జలదంకి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** జాతీయ తవాది అయిన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ తన వ్యక్తిత్వం, క్రమశిక్షణ, ఆలోచన విధానంతోనే మ హోన్నత వ్యక్తిగ కొనియాడబడ్డాడని భారతీయ జనతా పార్టి జిల్లాకార్యదర్శి మారెళ్ళ బ్రహ్మరెడ్డి అన్నారు .బు ధవారం స్థానిక బిజెపి కార్యాలయంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్థంతిని పురష్కరించుకొని ఓ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగ పండిట్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈసం దర్బంగ ఆయన మాట్లాడుతు దీన్‌దయాళ్ మృతి ఒక దుర్మరణం అయినందున దేశమొత్తం బలిదాన్ దివస్‌గ జరుపుకుంటున్న క్రమంలో ఈదివస్‌ను ఏర్పాటు చేసుకుంటున్నామని పేర్కొన్నా రు. సమాజంలో కొంతమంది గొప్పవారుగ పుడుతారని, మరికొంతమంది గొప్పవారుగ ప్రకటింపడుతారని, ఇంకొందరు తన స్వభావంతో అంచలంచెలుగ ఎదుగుతారని ఈమూడింటిలో మూడవకోవకు చెందినవాడు పండిట్ దీన్‌దయాళని మరెళ్ల శ్లాఘించాడు. ఎందరో ప్రముఖులుగ కీర్తింపబడి కనుమరుగవడం మనం చూస్తున్నాం ,కాని దీన్‌దయాళ్ అలాకాదని చిరస్మరణీయుడిగానే వుంటారని స్పష్టంచేశాడు. ఎంపిటిసి కుట్టుబోయిన మాధవరావు యాదవ్‌మాట్లాడుతు పండిట్ దీన్‌దయాళ్ ఆశయాలను పునికిపుచ్చుకొని దేశంలో ప్రదాని నరేంద్ర మోది ఎన్నో సంక్షేమ పదకాలను ప్రవేశపెట్టి అందరికి అందేలా చర్యలుతీసుకుంటున్నాడని అన్నారు. కావున ప్రతిపేదవాడికి బరోస కల్పిస్తు అందరం ముందుకు కదులుతున్నామని గుర్తుచేశాడు. మండల ప్రదాన కార్యదర్శి వంటేరు రాకేష్‌రెడ్డి మాట్లాడుతు మానవతావాదం కాదు దేశంలో పౌరులందరు స్వదేశీ పరిజ్ఞానం, స్వదేశీ నినాదంతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఎందుకంటే మానవతావాదాన్ని వినిపించి విజయవంతమై పాలనా పగ్గాలు చేబూని వున్నామని కావున ఆనినాదంతోనే ముందుకు పోవాలని అభిప్రాయపడ్డాడు. ఈకార్య క్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ముడి కిషోర్‌రెడ్డి, మాజి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్లా హనుమారెడ్డి, మండల ఉపాద్యక్షుడు కమతం బాలకోటయ్య తదితరు లు పాల్గొన్నారు.

## ఉపయోగంలో లేని పంచాయితీ బ్యాంకు ఖాతాలను పునరుద్ధరించండి



**రాపూరు, ఫిబ్రవరి11ప్రభాతవార్త** మండలప్రజాపరిషత్ పరిధిలోని 21 గ్రామ పంచాయితీలకు సంబందించి ఉపయోగంలో లేని బ్యాంకు ఖాతాలను పునరుద్దరించుకోవాలని యంపీడీఓను రాపూరులోని కెనరా బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్లు కోరారు. బుదవారం యంపీడీఓ కార్యలయంలో యంపీడీఓ మారెళ్ళ భవానితో సమావేశమైన వారు మాట్లాడుతూ మండలంలో కెనరా బ్యాంకులో 12 ఖాతాలు, స్టేట్ బ్యాంకులో 19 ఖాతాలు నిలిచిపోయి వున్నాయన్నారు. వెంటనే ఈ ఖాతాలకు ఆయా గ్రామ పంచాయితీల భాద్యులు ఈకెవైసి చెయించుకోని వాటిని పునరుద్దరించుకోవాలన్నారు. అనంతరం ఒక్కో పంచాయితీకి ఒక్కో ఖాతా వుండేలా మిగిలిన ఖాతాలను మూసి వేయాలన్నారు. ఈ ఖాతాలను పునరుద్దరించుకోని పక్షంలో ఇందులో వున్న నగదు తిరిగి వెల్లిపోతుందని తెలిపారు. కెనరా బ్యాంకు మేనేజరు శివ నాగి రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు, డిప్యూటీ యంపీడీఓ(గ్రామవార్డు సచివాలయం) శ్రీనివాసులు, కార్యలయం సూపరెండెంట్ ధశరధరామి రెడ్డి, సీనియర్ సహాయకుడు పి. చంద్రశేఖర్ తదితరులున్నారు.

## రాపూరు సిహెచ్‌సిలో నిధుల దుర్వినియోగంపై విచారణ



**రాపూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** రాపూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గతంలో జరిగిన నిధుల దుర్విని యోగంపై బుదవారం తిరుపతి, ప్రకాశం జిల్లావైద్య ఆరోగ్యశాఖాధికారులు విచారణ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు 2016వ సంవ త్సరం నుండి 2019 వరకు వైద్యధికారిగా పనిచేసిన డాక్టర్ చంద్రశేఖర్ ఆసుపత్రిలో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు అన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు తమను విచా రణాధికారులు గా నియమించడం జరిగిందన్నారు. దీంతో ఇక్కడకు వచ్చి ఆ సమయంలో నిధుల వినియో గానికి సంబందించిన రికార్డులను క్షణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. మరి కొన్ని రికార్డులను నెల్లూరు లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యలయంలో తీసుకోని తనిఖీ చేసి తనిఖీ నివేధికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు వారు తెలిపారు. ఈ తనిఖీలలో తిరుపతి జిల్లా డియంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, ప్రకాశం జిల్లా డియంహెచ్ఓ వెంకటేశ్వర్లు, సామాజిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జ్ డాక్టర్ ఆర్షియా, ఆరోపణలు ఎదుర్కొంటున్న విశ్రాంత వైద్యుడు డాక్టర్ చంద్రశేఖర్ పలువురు విచారణా బృందం అధికారులు తదితరులున్నారు.

## పండిట్ దీన్‌దయాళ్ ఆశయ సాధనకు కృషి చేయాలి




**కావలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** పండిట్ దీన్‌దయాల్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కావలి బిజెపి నేతలు తెలిపారు. బిజెపి కావలి ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్‌కుమార్ అధ్యక్షతన బుధవారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఏకాత్మా మనావతావాద సిద్ధాంత రూపకర్త పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్థంతి సందర్బంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ బిజెపి జనసంఘ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని సమర్పణ దివస్‌గా ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్, జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జిఎస్‌టి మండల సభ్యులు అమర వెంకటసుబ్బారావు, కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సన్నగంటి సీనయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి జిల్లా కోశాధికారి సివిసి సత్యం, కావలి రూరల్ మండల అధ్యక్షులు జరుగుమల్లి జయకుమార్, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిపలిల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెంగారెడ్డిపాళెం గ్రామంలో " స్పర్శ " అవగాహన



**సంగం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామ పంచాయితీలో మెడికల్ డిపార్ట్మెంట్ " స్పర్శ " లెప్రసీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు కుష్టు వ్యాధి లక్షణాలు,కుష్ఠువ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్లు చెప్పిన వాటిని తెలుసుకోవాలని ఆయన గ్రామ ప్రజలకు స్పష్టం చేశారు. కుష్ఠువ్యాధి అన్న అనుమానం వచ్చిన వెంటనే సమీపంలోని హాస్పటల్‌కి వెళ్ళి డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి పంచాయితీ కార్యదర్శి ఉదయ్‌కుమార్, ఎంపిపి స్కూల్ టీచర్ ప్రసాద్, సచివాలయం ఎఎన్ఎంలు వాణి,రాజమ్మ,సిహెచ్ ఓ ప్రత్యూషా, ఆశాలు వాణి ,కామేశ్వరి, సుప్రియ, అంగన్‌వాడీ టీచర్ సుగుణమ్మ, స్కూల్ పిల్లలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ౖ

## నిరాడంబరంగా కొండ బిట్రగుంట ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



**బిట్రగుంట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం బుధవారం ఆలయ కార్యనిరా వ్యహణాధికారి కార్యాలయంలో నిరాడంబరంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి తోపాటు పదిమంది సభ్యులు ప్రమాణ స్వీకారం ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి మాట్లాడుతూ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సారథ్యంలో ఆలయ అభివృద్ధికి దాతల సహకారంతో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## క్రిస్ సిటీ భూములకు పరిహారం చెల్లించాలి

**- తెలుగు యువత అధికార ప్రతినిధి కోట సతీష్ యాదవ్**



**గూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** క్రిస్ సిటీ భూములకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతూ గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం తమ్మినపట్నం , కొత్తపట్నం గ్రామాల రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధికార ప్రతినిధి సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు 40 శాతం మంది రైతులకు మాత్రమే పరిహారం అందించారని మిగిలిన 60 శాతం మంది రైతులకు పరిహారం ఇవ్వలేదని అన్నారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చొరవతో ఎకరాకు లక్షా ఇరవై వేలు ఉన్న నష్టపరిహారాన్ని ఎనిమిది లక్షల రూపాయలు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. అనంతరం ఏవో శిరీష కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వరగలి మాజీ సర్పంచ్ ముగా శంకరయ్య, మత్స్యకార సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తాని రామయ్య, కొత్తపట్నం చంగల్ రావు, కొట మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు మురళి, కోటయ్య, శ్రీకాంత్, సుబ్రహ్మణ్యం, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివ భక్తులపై లాఠీఛార్జ్ అమానుషం



**కోట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** కూటమి సర్కార్ పాలనలో శ్రీశైలంలో శివమాలధారణ చేసిన భక్తులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీఛార్జ్ చేయడం అమానుషమైన చర్య అని వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి అన్నారు. ఆయన బుధవారం విద్యానగర్‌లోని తన నివాసంలో విలేఖరులతో మాట్లాడారు. ఈ సంఘటనలో ప్రభుత్వం ఘోరవైఫల్యం చెందిందని అన్నారు. చంద్రబాబు నీచ రాజకీయాలు పవిత్ర ఆలయాల ప్రాంగణంలోకి చొరబడుతున్నాయని విమర్శించారు. తిరుమల లడ్డూను పదేపదే వివాదాల్లోకి లాగా రాజకీయ లాభం పొందే ప్రయత్నం చేయడంతో కోట్లాది భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని, ఆలయ ప్రతిష్టకు భంగం కలుగుతు ందన్నారు.

## శేషవాహనంపైన కొలువుదీరిన భీమేశ్వరస్వామి



**సంగం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** సంగం మండలం చెర్లో వంగల్లు గ్రామంలో జరుగుతున్న శ్రీ కామాక్షిదేవి సమేత భీమేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి అమ్మవారు భక్తులకు శేషవాహనంపైన దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని గామోత్సవంలో దర్శించుకున్నారు. నైవేద్యాలు సమర్పించి తీర్ద ప్రసా దాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ కమీటి చైర్మన్ పగడాల రఘ రామయ్య, ఆలయఇఒ రఘురామయ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధిస్తే 5 లక్షలు బహుమతి



**కోవూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధిస్తే వారికి 5 లక్షల మేర ప్రోత్సాహక బహుమతి అందజేయడం జరుగుతుందని పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో రానున్న 10వ తరగతిలో 170 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరవుతున్నారన్నారు. మంచి శిక్షణ పొందిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వీరంతా ప్రతినిత్యం పక్కాగా చదువుతున్నారని వారిలో పోటీతత్వాన్ని మరింత పెంచేందుకు తమ అకాడమి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా ఈ పాఠశాల విద్యార్థులు ఎవరైనా 590 మార్కులు సాధిస్తే వారికి 2 లక్షల మేర ప్రోత్సాహక బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. ఎంతమంది సాధిస్తే అంతమందికి ఈ బహుమతులు ఉంటాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ప్రస్తుతం ఉన్న కొద్ది సమయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అకడమి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మల్లికార్జునరెడ్డి తెలిపారు.

## గూడూరు డివిజన్ కేంద్రాన్ని కొనసాగించాలి



**గూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** గూడూరు డివిజన్‌ను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు డివిజన్ కు ఎంతో చరిత్ర ఉందని , బ్రిటిష్ కాలం నుండే గూడూరు డివిజన్ కేంద్రంగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాలు వలన గూడూరు డివిజన్ కేంద్రం మూడు మండలాలకు పరిమితం అయిందని పేర్కొన్నారు. గూడూరుకు సమీప మండలాలు అయిన మనుబోలు, సైదాపురం మండలాలను గూడూరు డివిజన్‌లో కలపాలని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష వరకు గూడూరు డివిజన్ ను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణ, పూల చంద్రశేఖర్, గుంట మడుగు సుబ్బరాజు, వేమయ్య, అనిల్, రావూరి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలపై సమీక్ష



**కోట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** కోట మండలం గూడలి కొండపై 15న జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని తహ శీల్దార్ కె.జయ జయరావు కోరారు. బుధ వారం గూడలి గ్రామంలోని సంగమే శ్వరాల యంలో శివరాత్రి ఉత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తహ శీల్దార్ మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని, వారికి అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అదేవిధంగా కొండపైకి వెళ్లే వాహనాలకు రహదారి శుభ్రం చేయాలని, చదును చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పవన్‌కుమార్, ఆలయ ఇఓ పెంచల వరప్రసాద్, టిడిపి నాయకులు పల్లిముల్లు వెంకటకృష్ణారెడ్డి, విఆర్ఓ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## 28లోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి



**కోవూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** కోవూరు సబ్ ట్రెజరీ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి పింఛన్ పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులు ఫిబ్రవరి 28వ తేదిలోగా లైఫ్ సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్‌లో గానీ, కార్యాలయంలోగానీ నమోదు చేయాలని సబ్ ట్రెజరీ అధికారి కిరణ్‌కుమార్ అన్నారు. కోవూరులోని ఎస్టీవో కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ కోవూరు సబ్ ట్రెజరీ పరిధిలో 1486 మంది సమర్పించాల్సి ఉండగా.. ఇప్పటివరకు 1162 మాత్రమే సమర్పించారని, మిగిలిన వారు కూడా ఈ నెల 28లోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు.

## నేడు కలెక్టరేట్ ఎదుట ఏపీఎన్‌జిజిఓస్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెకు పిలుపు



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 11, ప్రభాత వార్త :** భారతదేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 12న జాతీయ సార్వత్రిక సమ్మె జరుగుతు న్నదని అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఈ సమ్మెకు మద్దతు ప్రకటించి, అనుబంధ సంఘాలన్నీ సంఘీభావం తెలియజేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఏపిఎన్‌జిజిఓస్ సంఘ ఆదేశాల మేరకు సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలియజేసారు. సమ్మెకు సంఘీభావంగా ఈ నెల 13న మధ్యాహ్నం 1.00 గంటల నుండి 2.00 గంటల వరకు, జిల్లా కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయ ప్రదర్శనలు నిర్వహించబడునని, ఈ కార్యక్రమానికి ఏపిఎన్‌జిజిఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏపి జేఏసి ఛైర్మెన్, అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు, కామ్రేడ్ శ్రీ అలపర్తి విద్యాసాగర్ ముఖ్య అతిథిగా విచ్చేయు చున్నారని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు పాల్గొంటారని తెలిపారు.డిమాండ్లు : నూతన కార్మిక చట్టాల రద్దు, వేతన సవరణ, పిఎఫ్ఆర్‌డిఏ చట్టం రద్దు, పెండింగ్ బకాయిల చెల్లింపు, కాంట్రాక్ట్ ఉద్యోగుల నియమితీకరణ, పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ అమలు, పిఎస్‌యులు మరియు సొసైటీలకు 62 ఏళ్లకు పదవీ విరమణ, సిపిఎస్ ఉద్యోగుల కోసం మెమో -57 అమలు తదితర అంశాలపై ఉంటాయని తెలిపారు.

## ఎం.జె.పి గురుకుల ప్రవేశాలకు ఆహ్వానం



**గూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** గూడూరులోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో చేరే విద్యార్థులు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అంజనమ్మ తెలిపారు. ఐదో తరగతి, బ్యాక్ లాగ్ అడ్మిషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసిందన్నారు. వచ్చే నెల నాలుగో తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, పరీక్ష ఏప్రిల్ 12న జరుగుతుందని ఆమె తెలిపారు. బ్యాక్ లాగ్ వారికి అదే నెల 19వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ అంజనమ్మ తెలిపారు.

## కాశీనాయన ఆశ్రమంలో భద్రతా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



**ఆత్మకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుణాల తిప్ప కాశీనాయన ఆశ్రమాన్ని డియస్పీ కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ గంగాధర్, ఎస్ఐ జిలానీ , మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసులు వారి సిబ్బ ంది ఆశ్రమ పరిసరాలను సమగ్రంగా పరిశీలిం చారు. ఉత్సవాల కారణంగా భక్తుల రద్దీ అధికంగా ఉండనున్న నేపథ్యంలో భద్రతా చర్యలను అధికారులు దగ్గరు ండి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్,రద్దీ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. మహాశివ రాత్రి వేడుకలు ప్రశాంతంగా , భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు డియస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని స్పష్టం చేశారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా పెనుబాపల ప్రమాణస్వీకారం



**కావలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం, అన్నగారిపాలెం పంచాయితా నడింపల్లి గ్రామానికి చెందిన నాయిబ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర కార్యదర్శి, టిడిపి నెల్లూరు పార్లమెంటు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు బోగోలు మండలం, కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు బుధవారం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆశీస్సులతో ఆలయ ఈఓ అరవ రాధాక్రిష్ణ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈసందర్భంగా పెనుబాపల వెంకటేశ్వర్లు మాట్లాడారు. నాపై ఎమ్మెల్యే ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేకి అండగా కావలి ఆర్యవైశ్యనేతలు



**కావలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** రాజకీయంగా వ్యాపార పరంగా కావలి ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ అన్ని విధాల అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డికి ఆర్యవైశ్యులు ఎల్లవేళలా ఉండగా ఉంటారని కావలి ఆర్యవైశ్య నేతలు తెలిపారు. కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తటపర్తి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపం నందు విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్య వైశ్య నేతలు మాట్లాడారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కావలి వైశ్యులు స్వచ్ఛగా వ్యాపారాలు చేసుకుం టున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కావలిలో 20నుండి 25దాకా పార్టీ నామినేటెడ్ పదవులను కేటాయి ంచడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే ఆర్యవైశ్యులకు ఇంత ప్రాధాన్యత ఇవ్వలే దని ఆ ఘనత ఎమ్మెల్యే దగుమాటికి దక్కుతుందన్నారు. ఇంతలా ఆర్యవైశ్యులకు అండగా ఉన్న ఎమ్మెల్యేకి భవిష్య త్తులో కూడా అర్యవైశ్యులంతా అండగా ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ శ్రీరామ్ మాల్యాద్రి, ఆర్యవైశ్య కార్పోరేషన్ రాష్ట్ర డైరెకటర్ తటపర్తి వాసు,ఆర్యవైశ్య నేతలు బచ్చు వీరాస్వామి, ఆమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త, తీరి వీధి ప్రసాద్, చవలరామక్రిష్ణ, కోటరమేష్, మొగళ్ళపల్లెరాజా, బలస ప్రసాద్ తదితర ఆర్యవైశ్య నేతలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన పల్లాల



**వింజమూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి తాడేపల్లిలో ఉన్న జగన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వింజమూరు మండలంలోని ఇటీవల జరిగిన రాజకీయ పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. రానున్నవి మన రోజులేనని అధైర్య పడకుండా పార్టీ పటిష్టత కోసం పని చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూరం వినోద్‌రెడ్డి, గణపం బ్రహ్మానందరెడ్డి, అధికార ప్రతినిధి వీర శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రావూస్ టిసిఎస్ క్యాంపస్ డ్రైవ్ కు విశేష స్పందన




**నెల్లూరు,ఫిబ్రవరి11 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక రావూస్ డిగ్రీ కళాశాలలో టిసిఎస్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమానికి విద్యార్థులు, నిరుద్యోగుల నుండి విశేష స్పందన లబించింది. 2024,2025 సంవత్సరాల్లో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్దులతోపాటూ ఇతర కళాశాలల్లో డిగ్రీ పూర్తిచేసి నిరుద్యోగులుగా ఉన్న యువత కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరికి టిసిఎస్ హెచ్‌ఆర్ హరిణి అభ్యర్దుల సర్టిఫికెట్స్ పరిశీలించి, గ్రూప్ డిస్కషన్స్, ఇంటర్వ్యూ రౌండ్‌ను చేపట్టారు. ఇందులో అర్హులైన వారిని తదుపరి ఎంపికలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు తమ సంస్థలో ఉద్యోగుల ఎంపిక కోసం చేపట్టిన ఈ డ్రైవ్‌కు కావాల్సిన అన్నీ సౌకర్యాలు, సదుపాయాలను అందించి రావూస్ విద్యాసంస్థల నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని డ్రైవ్స్ చేపట్టనున్నామన్నారు. రావూస్ విద్యాసంస్థల చైర్మన్ వై.కోటేశ్వరరావు, డైరెక్టర్ వై.శివసంకేత్‌లు మాట్లాడుతు తమ విద్యార్దులతోపాటూ జిల్లాలోని నిరుద్యోగులు ఈ డ్రైవ్‌లో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. అందరూ ఉద్యోగులకుగా ఎదగాలన్నదే తమ లక్ష్యమన్నారు.ఈ డ్రైవ్‌కోసం సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిఈఓ ఎన్.శివారెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారిణి శిరీష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ మిత్ర సేవలను కొనసాగించండి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లాలో మత్స్యశాఖ కింద పనిచేస్తున్న సాగర్ మిత్రల సేవలను కొనసాగించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్రమంత్రి కార్యాలయంలో ఆయన్ను కలిసిన ఎంపీ.. ఆంధ్రప్రదేశ్ సాగర్ మిత్ర ఎంప్లాయీస్ యూనియన్ తరఫున వినతిపత్రం అందజేశారు. పీఎంఎంఎస్వై (ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన) ఫేజ్‌I కింద నియమిం చబడిన సాగర్ మిత్ర సేవలు 31.03.2026న ముగియనున్నాయని, ఫేజ్‌I మూసివేతకు రెండు నెలల ముందే నోటీసు కూడా జారీ చేయబడిందన్నారు. ఈ దశలో వారి సేవలను అకస్మాత్తుగా నిలిపివేయడం పిఎంఎంఎస్వై. కింద సాధించిన ప్రగతిపై ప్రతికూల ప్రభావం పడే వీలుందన్నారు.2021-22లో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్వై) కింద నియమించబడిన సాగర్ మిత్రలు స్థానిక మత్స్యకారులకు వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం, తీరప్రాంత మత్స్యకార వర్గాల మధ్య కీలకమైన అనుసంధానంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటివరకు తీరప్రాంత గ్రామాలలో అట్టడుగు స్థాయిలో పని చేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్నారని అన్నారు. మత్స్యకారులకు వాతావరణ సూచనలు, సంభావ్య ఫిషింగ్ జోన్లు, ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తు హెచ్చరికలు, పిఎంఎంఎస్వై, ఇతర మత్స్యకార సంబంధిత పథకాలు, సబ్సిడీలు మొదలైన వాటిపై అవగాహన కల్పించడం, ఫిషింగ్ పద్ధతులను సులభతరం చేయడం, మత్స్యకారుల జీవనోపాధికి మద్దతు ఇవ్వడం వంటివి చేస్తున్నారన్నారు.వీటన్నింటి దృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 31.03.2026 తర్వాత వారి సేవలను పొడిగించడానికి ఇప్పటికే వివరణాత్మక ప్రతిపాదనలను సమర్పించిందని, కావున సాగర్ మిత్రల పదవీకాలాన్ని మరింత కాలం పొడిగించడాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్.. సాగర్ మిత్రల సేవలు పొడిగించడంపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని, వారి సేవల కొనసాగించేలా చూస్తామని అన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



**కోవూరు,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ కొత్త కాలనీలో అత్యాచారానికి గురై చెన్నైలో చికిత్స పొందుతూ మృతిచెందిన మైనర్ బాలిక కుటుంబాన్ని బుధవారం మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైసీపీ తరఫున బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అన్ని విధాలుగా అండగా నిలిచి పోరాడతామన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ గంజాయి అడ్డాగా మారిపోయిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో కూడా అదే పరిస్థితి కొనసాగుతుందన్నారు. మైనర్ బాలికకు సరైన వైద్యం అందించలేకపోయిన ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. పోలీసులు విచారణను పక్కదారి పట్టించకుండా నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐటి మంత్రి నారా లోకేష్‌ను కలసిన ఎమ్మెల్యే కురుగొండ్ల



**రాపూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగు దేశం పార్టీ యువనాయకుడు,రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌ను వెంకటగిరి ఎమ్మె ల్యే కురుగొండ్ల రామకృష్ణ బుధవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో బాగంగా గుడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌తో కలసి మంత్రి నారా లోకేష్‌ను కలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన వెంకటగిరి నియోజకవర్గంలోని పలు విషయాలపై మంత్రి లోకే ష్‌తో చర్చించారు.

## పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో కమిషనర్ వై.ఓ.నందన్



**నెల్లూరు కార్పోరేషన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ పారిశుద్ధ్య పనుల నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక శెట్టిగుంట రోడ్డు, ఆత్మకూరు బస్టాండ్, వెంకటేశ్వరపురం, పుత్తా ఎస్టేట్, రామ్మూర్తినగర్ తదితర ప్రాంతాలలో అధికారులతో కలసి పర్యటించారు. ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో రోడ్డు ఆక్రమణలను గుర్తించి స్వచ్ఛందంగా తొలగించుకోవాలని యజమానులకు సూచించారు. వెంకటేశ్వరపురం ప్రాంతంలో జరుగుతున్న షాదీమంజిల్ స్లాబ్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. నిర్దేశించిన సమయంలోపు పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం రామ్మూర్తినగర్ ప్రాంతంలో జరుగుతున్న ఎండ్‌టుఎండ్ సిసిరోడ్డు నిర్మాణ పనులను కమిషనర్ పర్యవేక్షించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ స్వం హ్ర్గామ స్వర్ణవార్డు అదనపు కమిషనర్ హిమబిందు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ.రహంతుజానీ, అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిఆర్‌డబ్ల్యూలో స్పోర్ట్స్ మీట్



**గూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** స్థానిక దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో 45వ యానివల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్‌వోడి రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీస్ శంషాద్ బేగం విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తను డిఆర్‌డబ్ల్యూ కళాశాల పూర్వ విద్యార్థిని కావడం తన అదృష్టం అన్నారు. అనంతరం డాక్టర్ మెహర్ మణి మాట్లాడుతూ ఈ కళాశాల అనేక మంది విద్యార్థులను గొప్పగా తీర్చి దిద్దింది అని ప్రస్తుత విద్యార్థినులు కూడా గొప్పగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమలో కళాశాల ట్రెజరర్ విద్యాసాగర్ రావు, డిగ్రీ ప్రిన్సిపాల్ హనుమంతరావు, ఇంటర్ ప్రిన్సిపాల్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాలు అనుసరణీయం : మిడతల రమేష్



**నెల్లూరు అగ్రికల్చర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** పేద ప్రజలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ చూపిన మార్గాన్ని భారతీయ జనతా పార్టీ అనుసరిస్తుందని ఆ పార్టీ నేత మిడతల రమేష్ పేర్కొన్నారు. నెల్లూరులోని మూలపేటలో పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ 57వ వర్ధంతి సందర్బంగా ఆయన సంస్మరణ కార్యక్రమాన్ని బీజేపీ నేతలు నిర్వహించారు. దీన దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనే బీజేపీ లక్ష్యం అన్నారు. బీజేపీ సిద్ధాంతకర్త దీన దయాళ్ ఉపాధ్యాయ చూపిన మార్గం అనుసరణీయమన్నారు. మనిషిని కేవలం ఆర్థిక జీవిగా పరిగణించకుండా దేశీయ వనరులను ఉపయోగించుకుంటూ అభివృద్ధి చెందాలని బీజేపీ సిద్ధాంతం తెలుపుతుందన్నారు. నీతి నాజియతీ ఆధ్యాత్మిక విలువలు కలిగిన సిద్ధాంతాలను బీజేపీ అనుసరిస్తుందని వివరించారు. కందికట్ల రాజేశ్వరి, అల్లూరు నాగేంద్ర సింగ్, సుజనా, పద్మావతి, మురుగ నరేష్, నాగలక్ష్మీ, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఛాంపియన్ రైతులు సాగు చేస్తున్న పంటను పరిశీలించిన ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.శారద



**పొదలకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** మండలంలోని మర్రిపల్లి, ముడిగేడు, దేగపూడి గ్రామాలలో ఛాంపియన్ రైతులు సాగు చేస్తున్న కీరా దోస, చామంతి, వరి పంటలను నెల్లూరు జి ల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ. శారదా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఛాంపియన్ రైతులు మిగిలిన రైతుల కంటే భిన్నంగా వ్యవ సాయ సాగు చేసి అందరికి ఆదర్శనంగా నిలవాలి అని ఆమె తెలిపారు. అదేవిదంగా రైతులకు ఆత్మ తరుపున ప్రోత్సాహకాలు అందించుట జరుగుచున్నదని ఆమె ఛాంపియన్ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డిఆర్‌సిఏడిఏ పి.మారుతి దేవి, పొదలకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శివ నాయక్, మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్,ఉద్యానశాఖ అధికారి ఆనంద్, వ్యవసాయ అధికారి యు.గీత కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు బి. రాజమోహన్ రెడ్డి, శ్రీకాంత్, వీఏఏలు హేమలత, కౌసల్య, ఛాంపియన్ రైతులు ముక్కు మాధవయ్య, సంఘుపు. చిరంజీవి, జానా మల్లికార్జున పాల్గొన్నారు.